అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

పెండింగ్ పనులు 15రోజుల్లో పూర్తి చేయాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, జనవరి 28 : డబుల్ బెడ్రూం ఇండ్ల పెండింగ్ పనులు 15రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పరుమాల, గోనుపాడ్ గ్రామాల్లో నిర్మిస్తున్న రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణం పనుల పురోగతిపై సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇండ్లను త్వరగా అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రాథమిక వసతులైన నీటి సరఫరా, విద్యుత్‌కనెక్షన్లు, డ్రైనేజీ వ్యవస్థ, సెప్టిక్ ట్యాంకులు, పరిసరాల పరిశుభ్రత, సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో భాగంగా ఇప్పటికే కొంతమంది లబ్ధిదారులను ఎంపిక చేశామని మిగతా లబ్ధిదారులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయాలన్నారు. సమావేశానికి హాజరు కాని విద్యుత్, హౌసింగ్ శాఖల అధికారులకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఇరిగేషన్ ఈఈ శ్రీధర్ డ్డి, పంచాయతీ రాజ్ డీఈ లక్ష్మన్న అధికారులు శ్రీనివాస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశంలో వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి వి.రజిని

వనపర్తి టౌన్, జనవరి 28: పని ప్రదేశంలో లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని జడ్జి రజని అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు చట్టాలపై, మహిళ ఉద్యోగులపై వేధింపుల కేసులపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళలను శారీరకంగా, మానసికంగా వేధింపులకు పాల్పడితే బాధ్యులపై కఠిన శిక్షలు హెచ్చరించారు. పని ప్రదేశాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవగాహన కార్యక్రమంలో సఖి కేంద్ర కమిటీ సభ్యులు కృష్ణయ్య, పారా లీగల్ వలంటీర్ ధర్మారెడ్డి, న్యాయవాది బాబా తదిరతులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన కఉండాలి

పెద్దమందడి, జనవరి 28 : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జడ్జి రజిని సూచించారు. మంగళవారం మండలంలోని వెల్టూరు గ్రామంలోని బీసీ గురుకుల విద్యార్థులకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కార్యక్రమం లో హెచ్ఎం పావని, పారా వలంటీర్ అహ్మద్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

డయల్ యువర్ డీఎంకు అపూర్వ స్పందన

వనపర్తి టౌన్, జనవరి 28 : వనపర్తి డిపోలో డీఎం వేణుగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎంకు అపూర్వ స్పందన జిల్లా ప్రజల నుంచి లభించింది. వనపర్తి నుంచి మల్లయిపల్లి మీదుగా పెబ్బేరుకు షటిల్ బస్సు, బెంగూళూరుకు వెళ్లే బస్సులు వయా కొత్త కోట మీదుగా వెళ్లాలని, మహా బూబ్‌నగర్, హైదరా బాద్ వెళ్లే బస్సులు వయా పాత బస్టాండ్ ద్వారానే రావాలని, వేముల వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపాలని, వనపర్తి నుంచి దేవరకద్రకు వెళ్లే బస్సు కొత్త కోట, కొన్నురు, కౌకుంట్ల, అమ్మా పుల్ మీదుగా దేవరకద్ర బస్సును నడపాలని, ఆత్మకూర్–మరికల్ బస్సుల వేళలో మార్చాలని, ఎంజీబీఎస్‌లో రాత్రి సమయంలో వనపర్తికి వచ్చేందుకు చివరి బస్సు 11గంటలకు పునరుద్ధరించాలని, వనపర్తి, పాన్‌గల్, జమ్మాపర్, పుల్‌గర్‌చర్ల వయా పెబ్బేరుకు ఉదయం, సాయంత్రం వేళలో బస్సులు నడపాలని సూచనలు వచ్చాయన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.314 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD, Br.Mahabubnagar. ... **Disputant**
And
M. Koteshwar Reddy and others ... **Opponents**
To
NOTICE
1) M.Koteshwar Reddy S/o M. Gopal Reddy, aged 53 years, Occ: Pro. Srinivasa Industries, at Wanaparthy Dist, R/o H.No.1-40, Paddamarur (V), Veepangala (M), Nagarkurnool (D).
4) E. Parashuramudu, S/o E.Balaiah, aged 43 years, Occ: Business, B/o (H.P Petrol Pump at Chinam Bai (V&M), Wanaparthy (D) R/o H.No.2-27/1, Laxmmipally (v), Veepangandla (M) Nagarkurnool (D).
5) M. Damodar Reddy S/o M.Pulla Reddy, aged 45 years, Occ: Transport Business R/o H.no.4-74/D, Gopalapuram (V), Veepangandla (M), Wanaparthy (D).
6) L. Harikishan Reddy S/o L. Obul Reddy, aged 37 years, Occ: Business, R/o Peddamarur (V), Chinnambai (M), Wanaparthy (D) ...**Opponents**
Claim for Recovery of Rs.2,20,342/- (Rupees, Two Lakhs Twenty thousand Three Hundred Forty Two only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **22-02-2025** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Bande Ali S/o Babumiya, aged 41 years, Occ: Business R/o Dupally Village, Madanapuram Mandal, Wanaparthy Dist., **Applicant / Borrower,** Smt. Bhanu Begum W/o Bande Ali, aged 33 years, Occ: House hold R/o Dupally Village, Madanapuram Mandal, Wanaparthy Dist., **Co-Applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహాబూబ్ నగర్ బ్రాంచ్–2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహాబూబ్‌నగర్ బ్రాంచ్–2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
Schedule-1: All that the part & parcel of residential house open plot Nos.86 & 109, total extent 266.66 Sq.yards, in Sy.No.272/1, 272/2, situated within the limits of Atmakur Village & Mandal, Wanaparthy Dist., **Bounded by: East:** 20 ft. road, **West:** Plot No.87 and 108, **North:** Plot No.62, **South:** 20ft. road.
Schedule-2: All that the part& parcel of residential house open plot No.62, total extent 133.33 in Sy.No. 272/1, 272/2, situated within the limits of Atmakur Village & Mandal, Wanaparthy Dist.
Bounded by: East: 20ft. Road, **West:** Plot No. 61, **North:** Plot No.23 and 24, **South:** Plot No.86.
K. CHANDRA MOULI, B.Com., LLB, Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- యూపీఎస్ ప్రతుల దహనం చేసిన వ్యవసాయశాఖ ఉద్యోగులు

అయిజ, జనవరి 28 : పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని వ్యవసాయశాఖ ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భోజన విరామ సమయంలో పట్టణంలోని రైతు వేదిక ఆవరణలో నిరసన తెలుపుతూ యూపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యూపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏవో జనార్దన్, ఏఈవోలు లోకరాజు, యువరాజు, అనిల్, జయన్న, అరవింద్, స్వాతి, విజయ్ తదితరలు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

వనపర్తి టౌన్, జనవరి 28 : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని సీపీఎస్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూపీఎస్ విధాన ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, దశాబ్ద కాలం పాటు పోరాటం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు తలొగ్గి యూపీఎస్ విధానాన్ని తీసుకురావడం అప్రజాస్వామ్యమని ఇది కేవలం షేర్ మార్కెట్‌లో నిరంతరాయంగా పెట్టుబడులు పెట్టే విధంగా ఉందే తప్పా ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలను సామాజిక భద్రత కోణంలో విఘాతం కలిగించే విధంగా ఉందని విమర్శించారు. నిరసన కార్యక్రమంలో సీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌బాబు, జిల్లా బాధ్యులు శివశంకర్, రమేశ్, ఈశ్వర్, మహేశ్, గోపాల్‌రెడ్డి, దర్గయ్య, మల్లికార్జున్, కిరణ్‌కుమార్, రాములు ఉన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, జనవరి 28 : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు యూపీఎస్‌ను రద్దుచేసి వెంటనే పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూపీఎస్ కాపీలను దహనం చేశారు. వచ్చే ఏప్రిల్ నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న యూపీఎస్ విధానాన్ని రద్దు చేసి వెంటనే ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, వెంకటేశ్, శేషయ్య, రాములు, శ్రీధర్ బాబు, నర్సింహ, స్వర్ణలత, అమూల్య సిబ్బంది మురళి శ్రీనివాస్ శర్మ, నాగరాజు, సురేశ్ పాల్గొన్నారు.

యూపీఎస్‌ను రద్దు చేయాలి

మల్దకల్, జనవరి 28 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన

వనపర్తిలో యూపీఎస్ ప్రతులను దహనం చేసి నిరసన చేపడుతున్న ఉద్యోగులు

అయిజ : రైతు వేదిక వద్ద నిరసన తెలుపుతున్న వ్యవసాయశాఖ ఉద్యోగులు

టువంటి యూనిఫైడ్ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని అలాగే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని హెచ్ఎం క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కుర్తిరావుల చెర్వు గ్రామ జెడ్పీ పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 15 ఏండ్లుగా ఉద్యమాన్ని నడిపిస్తున్నామని భవిష్యత్‌లో ఇంకా తీవ్రంగా ఉంటుందని వారు హెచ్చరించారు. పాత విధానం అయిన టువంటి ఓపీఎస్‌ని ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఏ పోరాటం కైనా సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం క్రాంతి కుమార్‌తోపాటు పాఠశాల హెచ్ఎం కుపేందర్, జిల్లా సీపీఎస్ వ్యతిరేక పోరాట గౌరవ అధ్యక్షుడు బుచ్చన్న, సుబ్బన్న, రాజశేఖర్ రెడ్డి, రేణుక, మౌనిక పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

అయిజ, జనవరి 28 : అయిజ మున్సిపాలిటీకి సమీపంలోని దర్గా వద్ద గుర్తు తెలియని బొలేరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. హెడ్‌కాన్‌స్టేబుల్ శ్రీనివాసాచారి కథనం మేరకు.. కర్నూల్ జిల్లా, నందవరం మండలం, మాచపురం గ్రామానికి చెందిన హన్మంతు (35)భార్య రుక్మిణీతో కలిసి మల్దకల్ మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ దర్శనార్థం బైక్‌పై వెళ్లారు. అనంతరం భార్య పుట్టినిల్లు వడ్డేపల్లి మండలం, తనగల గ్రామానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను కలిశారు. అక్కడి నుంచి తిరిగి మాచపురం గ్రామానికి వెళ్తుండగా, దర్గా సమీపంలో గుర్తు తెలియని బొలేరో వాహనం బైక్‌ను ఢీకొట్టింది. దీంతో హన్మంతు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా, భార్యకు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని భౌతికకాయాన్ని గద్వాల ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. మృతుడికి కూతురు, కుమారుడు ఉన్నారు.

యువతి మృతి

అలంపూర్ చౌరస్తా, జనవరి 28 : గుర్తుతెలియని వాహనం ఢీకొని యువతి మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం ఉండవెల్లి మండల అలంపూర్ చౌరస్తా సమీపంలో పుల్లూరు టోల్‌గేట్ వద్ద కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్లే ఏదో గుర్తు తెలియని వాహనం డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తగా నడిపి యువతిని (25) ఢీ కొట్టడంతో యువతి అక్కడిక్కడే మృతి చెందింది. ఈ ఘటనలో వాహనం యువతి తలపై నుంచి పోవడంతో తల మొత్తం నుజ్జు నుజ్జు కావడంతో గుర్తుపట్టలేని స్థితిలో ఉందని పోస్టుమార్టం నిమిత్తం అలంపూర్ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పారిశుధ్య కార్మికుడు అదృశ్యం

పెద్దమందడి, జనవరి 28 : మండలంలోని దొడగుంటపల్లి గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న కృష్ణయ్య (35) అదృశ్యమైన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం సంక్రాంతి పండుగ మరుసటి రోజు పని ఉందని బైక్‌పై బయటకు వెళ్లాడని ఇప్పటి వరకు తిరిగి రాలేదని, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో సమాచారం తీసుకున్న ఎక్కడ అచూకీ దొరకలేదని చెప్పారు. దీంతో కృష్ణయ్య తండ్రి నాగన్న , భార్య స్వాతిలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేపడుతున్న పోలీసులు తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గద్వాల రూరల్, జనవరి 28 : ఎస్ఆర్‌డీఎస్(ఉపాధి హామి) ఉద్యోగులు పెండింగ్ వేతనాలు,పేస్కేల్ అమలు చేయాలని జిల్లా ఉపాధిహామీ జాయింట్ యాక్షన్ కమిటీ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంగళవారం కలెక్టర్ సంతోష్ అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ నుంచి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటిఅద్దె, కరెంట్ బిల్లులు కట్టలేక ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇదే విధంగా కొనసాగితే సమ్మెకు నోటిస్ ఇస్తామని హెచ్చరించారు. డిమాండ్ల వెంటనే పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ కన్వీనర్ ప్రసాద్, సభ్యులు శ్రీనివాసులు, విజయశంకర్, శివ జ్యోతి, ప్రభాకర్, హుస్సేన్, నాగేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువుతోనే సమాజాభివృద్ధి

గట్టు, జనవరి 28 : ఆడపిల్లల చదువుతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి గంట కవితాదేవి అన్నారు. స్థానిక రైతువేదికలో మండల మదర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తల్లులకు నాణ్యమైన విద్య అంశంపై అవగాన సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంట కవితావేవి మాట్లాడుతూ సమాజంలో చదువుకున్న విలువ దేనికి లేదని, తల్లిదండ్రులు విధిగా ఆడపిల్లలను చదివించాలని కోరారు. బడీడు పిల్లలను విధిగా బడులకు పంపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చెన్న య్య, ఎంఈవో నల్లా రెడ్డి, డీసీపీవో నర్సింహ, ఎంపీఎఫ్ ఇన్‌చార్జి రాజు, సాయికుమార్, మదర్స్ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమయాన్ని వృథా చేయొద్దు

గట్టు, జనవరి 28 : సమయాన్ని వృథా చేయకుండా చదువుకుని పదిలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి ప్రియాంక ఆకాంక్షించారు. స్థానిక కసూర్బా, మానవపాడు గురుకుల పాఠశాల, జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన మోటివేషన్ తరగతులల్లో ఆమె పాల్గొని విద్యార్థులు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పదిలో మంచి మార్కులు సాధించడానికి మెళకువలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య, ఎంఈవో నల్లా రెడ్డి డీసీపీవో నర్సింహులు, కేజీబీవీ ఎస్ఓ గుంటి గోపిలత, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన, డీసీపీవో కౌన్సిలర్ సురేశ్, డీహెచ్‌ఓడబ్ల్యూ జ్యోత్స్న, చిట్టెమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రేవల్లి అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఏర్పాటు

రేవల్లి, జనవరి 28 : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం రేవల్లి నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బైని రవి, ఉపాధ్యక్షుడిగా అంకూరి రాములు, కార్యదర్శిగా రామకృష్ణ, సహాయకార్యదర్శిగా రాముడు, కోశాధికారిగా సిద్దు, ప్రచార కార్యదర్శిగా అన్నమయ్యతో పాటు సల హాదారులుగా దేవయ్య, శాంతయ్య, సుబ్బయ్య, వెంకటయ్య, మాసయ్యలను ఎన్నుకున్నారు.

మార్చిలోపు లక్ష్యాలను సాధించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి టౌన్, జనవరి 28 : జిల్లాలో ఉపాధిహామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేసి, లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోఉపాధి హామీ లక్ష్యాలపై ఎంపీవోలు, ఏపీవోలు, డీఆర్‌డీవో ఉమాదేవితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వందరోజుల పని లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా కూలీలకు సమయానుసారంగా పేమెంట్లు పూర్తి చేయడమే కాకుండా, వారితో నిర్దేశించిన పనులను కూడా పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ వారానికి ఆ వారం వందశాతం పేమెంట్లు పూర్తయ్యేలా ఏపీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీ పనులు అంతరాయం లేకుండా పూర్తిచేయాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను తప్పకుండా నీరు అందించి సంరక్షించాలని ఆదేశించారు. నర్సరీలకు కూడా పేమెంట్స్ నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా మంజూరైన 317 మరుగుదొడ్లు పూర్తిచేయాలని, సామూహిక మరుగుదొడ్లు కూడా మార్చిలోపు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ రేట్, లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో ఉమాదేవి, ఎంపీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

- ఎస్పీ రావుల గిరిధర్

పోలీస్ సిబ్బంది వాహనాలకు టైర్లు, బ్యాటరీలు అందజేస్తున్న ఎస్పీ

వనపర్తి టౌన్, జనవరి 28 : ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ త్వరలో స్థానిక ఎన్నికలు జరిగేందుకు అవకాశం ఉన్నందున ప్రతి గ్రామాన్ని పోలీస్ అధికారులు వారానికి ఒకసారి సందర్శించి పూర్తిస్థాయిలో నిఘా ఉంచాలని, గ్రామాల్లోని సమస్యలు సృష్టించే వారిని ముందుగానే గుర్తించి తగు చర్యలు చేపట్టాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లకు కొత్తగా వచ్చిన సిబ్బందికి ప్రజలతో ఎలా మాట్లాడాలో, ఎలా వ్యవహరించాలో అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ డీఎస్పీ ఉమామహేశ్వరరావు, సీఐలు కృష్ణ, రాంబాబు, శివకుమార్, నరేశ్, డీసీఆర్‌బీ సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలకు కొత్త టైర్లు, బ్యాటరీలు అందజేత

వనపర్తి టౌన్, జనవరి 28 : జిల్లావ్యాప్తంగా విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బందికి వాహనాలకు కొత్త టైర్లు, బ్యాటరీలను ఎస్పీ రావుల గిరిధర్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది తమ విధులు నిర్వర్తించేటప్పుడు పోలీస్ వాహనాల టైర్లు, బ్యాటరీలు నిర్ణీత సమయంలో మార్చుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు, వేగం పరిమితి, విధులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, బ్రేక్, క్లచ్‌లు, అయిల్స్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల వారీగా వాహనాలను పరిశీలించి నివేదికను అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటేశ్వర్‌రావు, ఉమామహేశ్వరరావు, సీఐలు కృష్ణ, రాంబాబు, శివకుమార్, నరేశ్, ఎస్సైలు శ్రీనివాస్, అప్పల నాయుడు ఉన్నారు.

కళ్లకు గంతలతో మహిళల నిరసన

వనపర్తి టౌన్, జనవరి 28 : హైదరాబాద్‌లో మీర్ పేటలో భార్యను కిరాతంగా హత్యచేసిన గురు మూర్తిని కఠినంగా శిక్షించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహిళలు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణవేణి, గీతలు మాట్లాడుతూ వెంకటమాధవిని తన భర్త గురు మూర్తి కిరాతకంగా చంపి ముక్కలుముక్కలుగా నరికి కుక్కర్‌లో ఉడికించి పోడి చేసి చెరువులో పారవేయడం దారుణమని ఈ ఘటన మానవత్వానికే మచ్చ అని అన్నారు. మానవ మృగం గురు మూర్తికి ఉరిశిక్ష వేయాలని, పాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారించి వెంటనే శిక్షలు వేయాలన్నారు. సూర్యపేట జిల్లా పిల్లలమర్రిలో కులాంతర వివాహ కారణంతో మాల కృష్ణను చంపినట్లు కథనాలు వచ్చాయని, మహిళా చట్టాలు పకడ్బందీగా అమలు చేసి నేరాలను అరికట్టి పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, కన్వీనర్ జయమ్మ, కో–కన్వీనర్ భూమిక, శిరీష, అంజనమ్మ, అలివేల, వెంకటరమణమ్మ ఉన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాల నేతలు

స్థాయికి మించిన ప్రకటనలు మానుకోవాలి

- బీఆర్ఎస్ జిల్లా నేత నారాయణ అయ్యన్న హితవు

కొత్త కోట, జనవరి 28: పదేండ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలకు ఏమి అవసరమో ముందే తెలుసు కొని వారి ఇంటికి చేరేలా అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని బీఆర్ఎస్ జిల్లా నేత నారాయణ్ అయ్యన్న అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం వల్ల కొత్తకోట మున్సిపాలిటీకి గ్రహణం వీడిందని కాంగ్రెస్ నాయకులు నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రహణం వీడడం కాదు, ఇప్పటి నుంచి కొత్తకోట మున్సిపాలిటీకి కాంగ్రెస్ రాహువు పట్టుకుంటుందని వారు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ బీఆర్ఎస్ శంకుస్థాపన చేసిన శిలా ఫలకాల వద్ద కాంగ్రెస్ నాయకులు టెంక